చెలరేగిపోతున్న

మట్టిమాఫియా

-చిల్లపాలెం కొండపై రాత్రి పూట తవ్వకాలు

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- సమచారం ఇవ్వని మైనింగ్ శాఖ

త్రవ్వకాలు చేసిన కొండలోని భాగం

విశాలాంధ్ర-జామి: ఎవరికైనా కంకర మట్టి కావాలా.. మండలంలోని భీమసింగి పంచాయతీ పరిదిలోని చిల్లపాలెం కొండను తవ్వేసుకోండి. ఇక్కడ ఎవరి అనుమతులు అక్కర్లేదు. ఎవరూ పట్టించుకోరు. ఎందుకంటే నిన్నటి వరకు విశాఖ-రాయపూర్ జాతీయ రహదారి పేరుతో కొండను సగం పిండేసారు. తాజాగా ప్రభుత్వ రహదారుల పేరుతో రాత్రిపూట భారీ యంత్రాలతో త్రవ్వకాలు చేసి కొండను తొలిచేస్తున్నారు. సమీపంలో ఉన్న గ్రామస్థులు ఇదంతా మామ్ములే అంటూ పట్టించుకోవడం మానేసారు. అడ్డూ అదుపూ లేకపోవడంతో ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరుగుతున్నాయి.

ఏం జరుగుతోంది ఇక్కడ..

భీమసింగి పంచాయతీలో సర్వే నెం. 330లో తమకు కొంత మట్టి త్రవ్వకాలకు అనుమతి కావాలని స్థానికులు కొందరు పేరుతో రెవెన్యూకు ధరఖాస్తులు వచ్చాయి. వాటిని మైనింగ్ అధికారులకు మండల రెవెన్యూ అధికారులు నపంపించారు. ఇత వరకే రెవెన్యూ అధికారులకు తెలుసు. అసలు మైనింగ్ శాఖనుంచి అనుమతులు వచ్చాయా లేదా అనేది ఎవరికీ తెలీదు. కానీ కొండను మాత్రం అనుమతులు వున్నాయనే చెబుతూ త్రవ్వకాలు చేసేస్తున్నారు.

అనుమతులు ఉంటే రాత్రిపూట త్రవ్వకాలా..?

మట్టి త్రవ్వకాలుకు అనుమతులు ఇస్తే రాత్రి పూట ఎందుకు త్రవ్వకాలు చేస్తున్నారని, పగలు ధర్జాగా చేసుకోవచ్చుకదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై మండల తహశీల్దార్ ఐ.కృష్ణలతను వివరణకోరగా అనుమతులు మైనింగ్‌శాఖ మంజూరు చేస్తోందని, అనుమతులు వచ్చాయా లేదా అనేది తెలీదు అన్నారు. ఇక మైనింగ్‌శాఖ ఆర్‌ఐ సనపల రాంబాబును ఫోన్‌లో వివరణ కోరగా తాను క్యాంపులో ఉన్నానని, విషయం విజిలెన్సు సిబ్బందికి తెలియజేస్తానని తెలిపారు.

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఆరోగ్యపరి రక్షణపై గురు వారం నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, తాసి ల్దార్లు, మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ తమ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. వైద్యారోగ్యం, పంచాయితీ, ఆర్ డబ్ల్యుఎస్ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ అంబేద్కర్ ఆదేశించారు. ప్రతీ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, తమ శాఖలప రమైన కార్యకలాపాలను తనిఖీ చేయాలని సూచించారు. వ్యాధులు ప్రభలకుండా అన్నిరకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్ల లాంటి సంఘటనలు మరోసారి జిల్లాలో ఎక్కడైనా పునరావృతం అయితే, సంబంధిత సిబ్బందితోబాటు, అధికారులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, చేతులు తరచూ శుభ్రంగా కడుక్కోవడం, వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం తదితర ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనకల్పించాలని చెప్పారు. ప్రతీ గ్రామంలో, ప్రతీ వార్డులో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని, వీటిని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రం నుంచి జెడ్‌పి సిఇఓ బివి సత్యనారాయణ, డిపిఓ టి.వెంకటేశ్వరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, డిఎల్ఓ డాక్టర్ రాణి పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చంద్రబాబు తోనే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కే ఏ నాయుడు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పల నాయుడు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా పోలవరం నిర్మాణం 2027 కల్లా చంద్రబాబు తోనే సాధ్యం అని అన్నారు. పోలవరం నిర్మాణం పూర్తయితే గజపతినగరం నియోజకవర్గంలోని సుమారు 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు దీంతో నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని నియోజకవర్గం లోని 10 లక్షల మంది రైతులు కు వ్యవసాయనీరు అందుతుందని అన్నారు. తనను నమ్ముకున్న ప్రతి కార్యకర్త కు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి బండారు బాలాజీ మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనాయుడు చంటి రాజు మిత్తిరెడ్డి వెంకటరమణ ఇల్లాపు కృష్ణ ఎడ్ల గోపి చందు తదితరులు పాల్గొన్నారు

పిడిఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని మాధవరాయ మెట్టవద్ద రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయని వచ్చిన సమాచారం మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు అరుణ, కృష్ణలు బుధవారం తనిఖీలు చేసారు. స్థానికంగా ఉన్న కాలనీలోని కొర్రలక్ష్మి ఇంట్లో 300కేజీల పిడిఎఫ్ బియ్యంను కనుగొన్నారు. అయితే ఈబియ్యం జామికి చెందిన తమటపు ఆదితాతకు చెందినవిగా గుర్తించి 6ఎ కేసునమోదు చేసినట్లు సిఎస్‌డిటి మూర్తి తెలిపారు.

డిసెంబర్ 8న టిటిడి లో భగవద్గీత పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 8న భగవద్గీత లోని 6వ అధ్యాయం (ఆత్మ సంయమయోగం) ధ్యాన యోగం నుండి పోటీలు నిర్వహిస్తునట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ జె.శ్యామ్ సుందర్ తెలిపారు.బుధవారం టిటిడి ప్రాంగణంలో ఈమేరకు టిటిడి అర్చకులు పిల్లి.నరసింహాచార్యులు, అమ్మానాన్న సేవాసంస్థ కార్యదర్శి జి.తిరుపతిరావు, స్వచ్ఛంద సేవకులు రాజు తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు.ఈసందర్భంగా ప్రోగ్రాం అసిస్టెంట్ శ్యాం సుందర్ మాట్లాడుతూ ఆరోజు నిర్వహించు పోటీలు 6,7,8,9 తరగతుల వారికి, 18ఏళ్ళలోపువారికి ఒక విభాగం, 18ఏళ్ళుపైబడినవారికి ఒక విభాగం లోను జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలు డిసెంబర్ 8నవిజయనగరం టిటిడి కళ్యాణ మంటపం లో, డిసెంబర్ 7న పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కోటిపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా అందజేత

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరక ముడిదాం మండలం ఎం.రాయవలస గ్రామానికి చెందిన ఇటీవల కాలంలో కోడి ఆదినారాయణ మరణించడం వల్ల మెరకముడిదాం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకంలో నమోదు చేసుకొన్నారు. కోడి ఆదినారాయణ మరణించడం వల్ల రెండు లక్షల రూపాయలు బీమా సొమ్ము రావడం జరిగింది. కోడి ఆదినారాయణ ఇటీవల మరణించడం వలన నామని అయిన భార్య కోడి రమణమ్మ కు బ్రాంచ్ మేనేజర్ బి. వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఎన్. రఘు, క్యాషేర్ ఏ వెంకట నాయుడు చేతుల మీదగా భీమా సొమ్మును అందజేశారు.ఈ కార్యక్రమంలో తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : నగరాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య పిలుపునిచ్చారు. డివిజన్ల వారి పర్యటనకు బుధవారం ఆయన శ్రీకారం చుట్టారు. ఒకటో డివిజన్ ఒకటో నెంబర్ సచివాలయ పరిధిలో పర్యటించి క్షేత్రస్థాయి ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికై సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. లక్ష్మీ గణపతి కాలనీ ప్రాంతంలో వివిధ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బందితో పర్యటించి అనేక అంశాలను ఆయన గుర్తించారు. డివిజన్ పరిధిలో ఖాళీ స్థలాలకు పన్నులు ఎందుకు వసూలు చేయడం లేదని అడ్మిన్ కార్యదర్శులపై మండిపడ్డారు. అనధికార ఆక్రమణలు గుర్తించి, వాటి తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రణాళిక కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఫ్లెక్సీలు, పోస్టర్లు ఎక్కడా లేకుండా తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అక్కడక్కడ ఉన్న ఆక్రమిత కార్ షెడ్లను గమనించి వాటిని వెంటనే తొలగించాలన్నారు. కొన్నిచోట్ల కాలువలు, రోడ్లు లేకపోవడానికి చూసి వెంటనే వాటి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రోడ్లపై ఎక్కడా భవన వ్యర్థాలు ఉండరాదన్నారు. గుడిశె లలో ఉన్న వారిని చూసి వారికి ప్రభుత్వ ఇల్లు మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఇదివరకే ఇల్లు మంజూరు అయి ఉంటే ఆక్రమిత స్థలాలలో ఉన్న గుడిశెలు ఖాళీ చేసి ప్రభుత్వం ఇచ్చే ఇళ్లకు వెళ్లే విధంగా చూడాలన్నారు. ప్రతి ఇంటికి సూర్యఘర్ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుళాయి పైపులు ద్వారా పంపిణీ అవుతున్న తాగునీటి నాణ్యతను తెలుసుకునేందుకు క్లోరిన్ పరీక్షను జరిపించారు. అయితే సురక్షితమైన నీరు రావడంతో ప్రజలందరూ నిర్భయంగా తాగునీటిని వినియోగించు కోవచ్చని చెప్పారు. జగదాంబ నగర్ పార్కును సందర్శిం చారు. అక్కడ విద్యుత్ దీపాలు, వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. టిఫిన్ దుకాణాల వద్దకు వెళ్లి వారు వినియోగిస్తున్న పాలిథిన్ ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. మరలా నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించి నట్ల యితే అపరాధ రుసుములు వసూలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ విధంగా వివిధ సమస్యలు గుర్తించి, తక్షణమే పరిష్కార మార్గాలను చూపుతూ సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ కమిషనర్ పి. నల్లనయ్య డివిజన్ పర్యటన బుధవారం సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతోనే నగరాభివృద్ధి సాధ్యమని అన్నారు. విజయనగరంలో ఎక్కడ అనధికారి కారుషెడ్లు ఇళ్ళ ముందు ఉండ రాదన్నారు. పారిశుధ్యపరంగా వీధులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విధినిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. మెరుగైన పౌర సేవలు అందించడమే సచివాలయ వ్యవస్థ ఉద్దేశమని పునరుద్ఘాటించారు. సచివాలయ కార్యదర్శులు ఎంతో బాధ్యతాయుతంగా ఉత్తమ సేవలు అందిం చాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, టిపిఆర్ఓ సింహాచలం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో డెంగ్యూ కేసు నమోదు

- గ్రామాన్ని శుభ్రపరుస్తున్న అధికారులు..

- ఫీవర్ సర్వే నిర్వహించిన సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామ పరిధిలో శెట్టిబలిజ కాలనీ యందు కక్కల ఎర్నమ్మ అనే మహిళకు డెంగ్యూ జ్వరం రావడంతో ధర్మవరం గ్రామాన్ని సబ్ యూనిట్ మెడికల్ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు ఈ పరిశీలనలో భాగంగా లార్వా సర్వే తోపాటు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీలో ఉన్న మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై గ్రామస్తులు మాట్లాడుతూ తీవ్రంగా పారిశుద్ధ్య సమస్యలు ధర్మవరం గ్రామంలో ఉన్నాయని గ్రామంలో స్వచ్ఛత లోపిస్తుందని అధికారులు సమస్య వచ్చినప్పుడు చుట్టపు చూపుకు మాత్రమే వచ్చి. నామమాత్రపు చర్యలు చేపట్టి హడావుడి చేస్తున్నారని మూడు సంవత్సరాల నుండి పాత పంచాయతీ భవన ఖాళీ స్థలం శుభ్రపరచకపోవడంతో పెద్ద ఎత్తున చెత్తాచెదారం పేరుకొని విష జ్వరాలకు త్రోవ ఇచ్చిన వారవుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ గ్రామంలో దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనికి గాను దోమలు నివారణ మందులు పిచికారి నిర్వహిస్తున్నట్లు రానన్న కాలంలో ప్రతి ఇంటికి దోమతెరలు అందిస్తామని డెంగ్యూ కేసు తలెత్తడంతో గ్రామమంతా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని డెంగ్యూ వ్యాధి నీ నివారించే అన్ని ప్రయత్నాలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామసత్యం హెల్త్ అసిస్టెంట్ సిహెచ్ కృష్ణ ,ఆశ వర్కర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో క్రియేట్ ఎమ్మెర్సివ్ పై సెమినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోని సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 'క్రియేట్ ఎమ్మెర్సివ్ విత్ ఎక్స్పీరియన్స్ సెమినార్ నిర్వహించ బడింది. కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరిచారు. శిక్షకుడు ఎర్ర శివాజీ ,ఫౌండర్ ఫ్లగ్ ఎక్సర్.కామ్ సెమినార్‌ను సులభతరం చేసి, విద్యార్థులను ప్రాజెక్టు కోడింగ్ మీద స్ఫూర్తిని పెంపొందించారు. ప్రాజెక్టు కాంపిటీషన్‌లో పాల్గొనే విధంగా విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఆసక్తిని పెంచారు. విద్యార్థులు అనేక పజిల్స్ అభివృద్ధి చేసి, వర్క్‌షాప్‌లో తాము పొందిన అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఫ్లగ్ ఎక్స్ ఆర్, సీతం మధ్య 6వ తారీఖున ఎం.ఓ.యు జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ, "రియల్ టైమ్ ప్రాజెక్టులు మీద ఆసక్తి కనపరచాలని ప్రాజెక్ట్ లను నిర్వహించడం, వివిధ రంగాలలో సామర్థ్యాలను వృద్ధి చేసుకోవాలని విద్యార్థుల ను కోరారు. సీతం కళా శాల ప్రిన్సిపాల్ డా. ద్వివేదుల రామమూర్తి మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొంద వచ్చన్నారు. కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ విభాగాధిపతి డా. రాధ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. జి.వేణుమాధవ్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ విభాగాధిపతి డా. టి.డి.వి.ఎ.నాయుడు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రమణ "సేవా ప్రపూర్ణ

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : జీవితాంతం సమాజ సేవ చేసిన రమణ "సేవా ప్రపూర్ణ" అని జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థా పకులు అబ్దుల్ రవూఫ్,సంఘం గౌరవ అధ్యక్షులు నాలుగెస్సులరాజు, ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, ఉపాధ్యక్షులు దయానంద, కొనియాడారు. సామాజిక కార్యకర్త, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం సహాయ కార్యదర్శి, జాతీయ యువజన అవార్డు గ్రహీత స్వర్గీయ. రెడ్డి రమణ (ఆశయ రమణ) సంతాపసభకు హాజరై నివాళు లు అర్పించారు. రమణ జ్ఞాపకార్థం సమీప గ్రంథాలయానికి రూ. 1500/- ల పుస్తకాలను అందజేసి ఇవ్వాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రమణ మరణం బాధాకరమన్నారు. అనంతరం యువత ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. వీరంతా యువతకు అభినందనలు తెలిపారు.

జీడిమామిడి రైతులు స్వచ్ఛందంగా పంట బీమా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: వర్షాధారం ఆధారంగా సాగుచేసే జీడిమామిడి పంట రైతులు ప్రతికూల వాతావరణ పరిస్థితులు,ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టాన్ని అధిగమించేందుకు వీలుగా ప్రతీ రైతు పంటభీమా చేయించుకోవాలని ఉద్యానవన అధికారి మోహనకృష్ణ సూచించారు. మంగళవారం ఆరికతోట పంచాయతీ లోని జీడిమామిడి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీడిరైతులకు మేలు చేకూర్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం పంటభీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.ఈ భీమా పథకం లో రైతులు స్వచ్ఛందంగా నమోదు చేసుకొని,ఎకరాకు 1500లను నవంబర్ 15లోగా చెల్లించి భీమా పొందాలన్నారు.ప్రతికూల వాతావరణ వల్ల పంటనష్టం వాటిల్లితే ఎకరాకు 30వేల వరకు పరిహారం భీమా పథకం వల్ల రైతుకు లభిస్తుంది. పథకం నమోదుకు గాను రైతులు ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకం,1బి,పంట నిర్ధారణ ధృవీకరణ పత్రం,బ్యాంక్ ఖాతా పుస్తకం లతో ఎన్‌సిబిపి పోర్టల్ లేదా సిఎస్‌సీ ల ద్వారా భీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.జీడి రైతులు పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని కానీ ఉద్యానవన అధుకారులను కానీ సంప్రదిం చాలన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి పెంకి.భీమయ్య,గ్రామ ఉద్యానవన అధికారిణి కొత్తల సంధ్యారాణి, జీడిమామిడి రైతులు పాల్గొన్నారు.

ఈ రెవెన్యూ అధికారులపై విచారణ చేయండి

గతంలో పనిచేసిన ఆర్‌డివోతోపాటు 4గురు తహశీల్దార్‌లపై విచారణ ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారుల పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.ఆనాడు విదులలో ఉన్న ఆర్‌డివోతోపాటు నాలుగు మండలాల తహశీల్దార్‌లలపై పలు అంశాలకు సంభందించి విచారణకు ఆదేశించింది. గతంలో జిల్లాలోని విజయనగరం ఆర్‌డివోగా పనిచేసిన బిహెచ్. భవానీశంకర్‌తోపాటు భోగాపురం తహశీల్దార్ రమణమ్మ, కొత్తవలస తహశీల్దార్ సురేష్, జామి తహశీల్దార్ నీలకంతరావు, పూసపాటిరేగ తహశీల్దార్‌గా విజయ్‌భాస్కర్‌లు ప్రభుత్వ భూములను కాపాడడంలో విఫలమయ్యారని ప్రభుత్వం గుర్తించింది. పలు భూముల విషయంలో జాయింట్ కలెక్టర్‌కు తప్పుడు నివేదికలను అందజేసినట్లుగా తెలిసింది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నాటి రెవెన్యూఅధికారులకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ప్రస్తుత జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్‌ను విచారణాధికారిగా నియమించింది. ఈఅక్రమాలపై సమగ్ర సమాచారాన్ని విచారణ అధికారికి అందించాలని డిఆర్‌వో శ్రీనివాసమూర్తిని రెవెన్యూ ప్రధాన కారదర్శి ఆదేశించారు. అలాగే నివేదికను ఆరువారాల్లో అందజేయాలని ఆదేశించారు.

ఈ కేవైసీ ప్రతి కార్డుదారులు చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఉన్న ప్రతి కార్డుదారులు ఈకవైసీ చేసుకోవాలని సిఎస్‌డిటి స్వర్ణలత తెలిపారు. మండలంలో దీపం పథకం2 స్కీం కింద అర్హత కావాలంటే ఈకవైసీ చేసుకొని ఆధార్ కార్డు నెంబర్ను, బ్యాంక్ అకౌంట్ ను లింక్ చేసుకోవాలని ఆమె తెలిపారు. మండలం లో 7200 కార్డులు కు బదులు కేవల0500 అయ్యాయని మిగిలినవి అవ్వలేదని ఆమె తెలిపారు. ఇండియన్ గ్యాస్, హెచ్పీ గ్యాస్ వాడుతున్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేసుకోవాలని ఆమె తెలిపారు.

104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వినతి



విశాలాంధ్ర-వేపాడ: సమయంతో పని లేకుండా అత్యవసర సేవలు అందిస్తున్న మాకు గత మూడు నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్నామని తక్షణమే మా సమస్యలు పరిష్కరించాలని 104 సిబ్బంది బొద్దాం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఎల్. రమాదేవికి బుధవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలలో అతి ముఖ్యమైన సేవలు ఆరోగ్య సేవలని ఆ సేవలకై నిరంతరం సమయంతో పని లేకుండా నిత్యం గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజలతో మమేకమైతున్న మాలాంటి సిబ్బందికి వేతనాలు అందక కుటుంబ పోషణ చాలా ఇబ్బంది కరంగా ఉందని ఈ విషయంపై తక్షణమే స్పందించి మాకు అలవెన్స్, వేతనాలు అందే విధంగా కృషి చేయాలని సిబ్బంది 104 వాహన డ్రైవర్ కే.నర్సింగరావు, డీఈఓ కే.శ్రీనివాసులు ఆ వినతిపత్రంలో కోరారు. అలాగే 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రూ.50లు ఖర్చుతో నిర్వహించి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లకు, డీఈఓ లకు, జీఓ -7 ద్వారావేతనాలు చెల్లించాలని, అలాగే అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పీఎఫ్ తిరిగి చెల్లించాలని, సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని,డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్టు పద్ధతిలో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ కల్పించాలని, అలాగే యాజమాన్యం నుండి రావలసిన బకాయిలు వెంటనే చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

జిల్లా వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శంబంగి పేరు ఖరారు!

రాష్ట్ర ఏపీ హైకోర్టు తీర్పుతో శంబంగి ఆశలు అడియాశలు ...



విశాలాంధ్ర-బొబ్బిలి: విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో వ్యవసాయ కుటుంబం, కొప్పుల వెలమ సామాజిక వర్గం నుండి అప్పటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎమ్మెల్యేగా అభ్యర్థిగా అవకాశం కల్పించారు. 1983, 1985, 1994, టిడిపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొంది ప్రభుత్వ విప్, పదవులు చేపట్టారు. 2019వ సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. వైయస్ జగన్మోహన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడుకు ప్రొటెమ్ స్పీకర్ గా అవకాశం కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేత ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఇటివల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడి పోయారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, తమ్ముడు శంబంగి వేణు గోపాల నాయుడు లు బుధవారం తాడేపల్లిగూడెం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలవడానికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇది ఎలా ఉండగా బుధవారం రాష్ట్ర హైకోర్టు ఎమ్మెల్సీ రఘురామకృష్ణరాజు పై. మండల చైర్మన్ మొసస్ రాజు వేసిన అనర్హత పిటిషన్ కొట్టివే యడంతో 2027 సంవత్సరం నవంబర్ 31 వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయి

మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ప్రకాష్

విశాలాంధ్ర-భోగాపురం: మండల విశ్వబ్రాహ్మణ సహకార సంఘం అధ్యక్షునిగా పోలవరపు ప్రకాష్ ను ఎన్నుకున్నారు. భోగాపురం లోని కళ్యాణ మండపంలో బుధవారం మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా రాపాక సత్తిబాబు, కార్యదర్శిగా కదంబ శ్రీరామ్ మూర్తి, కోశాధికారిగా కుప్పిలి నారాయణ రావును, ఉప కార్యదర్శిగా అమలాపురం బాబురావుని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన పోలవరపు ప్రకాష్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులు మండలంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

మా భూముల వివరాలను సరిచేయండి

కలెక్టర్‌కు కుమరాం రైతుల వినతి

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం గ్రామానికి చెందిన పలువురు రైతులు బుధవారం కలెక్టర్‌కు తమ సమస్యపై వినతి పత్రాన్ని అందజేసారు. గ్రామానికి సంభందించిన రైతుల వద్ద ఉన్న సాగు భూమికి రికార్డులలో నమోదుకు అసలు పొంతనలేదని, దీనిపై అనేకసార్లు రెవెన్యూ అధికారులకు తెలియజేసినా రీసర్వే గ్రామసభలో సరిచేస్తామని నచ్చజెప్పారని వారంతా తెలిపారు. కానీ బుధవారం రీసర్వేకు సంభందించిన గ్రామ సభ తూతూ మంత్రంగా నిర్వహించి రైతుల సమస్యలను పట్టించుకోలేదని వాపోయారు. ప్రస్తుతం రెవెన్యూకు చెందిన భూముల వివరాలు గందరగోళంగా ఒకరి భూమి మరొకరి పేరున ఉన్నాయని వివరించారు. వెంటనే తగిన దృష్టి సారించి సరిచేయాలని వారంతా కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సుంకరి రామకృష్ణ, ఎస్. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మెరుగైన చికిత్స కోసం సిమ్మాల యరకయ్య కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే కళావెంకటరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గం,చీపురుపల్లి మండలం కరకం గ్రామపంచాయతీ గచ్చలవలస గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న టిడిపి కార్యకర్త సిమ్మాల యరకయ్య కి మెరుగైన వైద్య సహాయార్థం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2,00,000 ల ఎల్వోసి చెక్ ని వారి కుటుంబ సభ్యులకు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిమ్మాలా ఎరకయ్య కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ సర్వేలో వచ్చిన తప్పులను పరిష్కరించుటకే రెవెన్యూ సదస్సులు

ఆర్ఎస్‌డిటి రవికిరణ్

విశాలాంధ్ర-తెర్లాం : బుధవారం మండలంలో రాజయ్యపేట, ఆర్ అగ్రహారం గ్రామాల్లో నిర్వహించిన రీ సర్వే సమస్యల తప్పులను పరిష్కరించుటకు దరఖాస్తులు ఇవ్వాలని రీ సర్వే హెచ్ డి టి రవి కిరణ్ మండల సర్వేయర్ వి సాయికుమార్ తెలిపారు. గ్రామాలలో ఎక్కువగా ఉమ్మడి ఎల్పిఎంల కు స్ప్లిటింగులు కావాలనే దరఖాస్తులు చేశారని. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంతెన. లక్ష్మి, వెంకటరమణ, వీఆర్వో అప్పల రామయ్య, వీఆర్వో బృందం రవికుమార్, సుధాకర్, సర్వేయర్ బృందం పాల్గొన్నారు.

వనంగుడిలో లోకి కళ్యాణార్థం చండీ హోమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని రైల్వేస్టేషన్ దరి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం (వనంగుడి) లో బుధవారం ఉదయం అమ్మవారి జన్మనక్షత్రం మూల పురస్కరించుకొని దేవస్థానం ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం చండీ హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు సాయికిరణ్ శర్మ,దూశి శివరాం శర్మ, వి.నరసింహమూర్తిశర్మ లు నిర్వహించిన ఈకార్యక్రమంలో పలువురు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.ఆలయంలో శ్రీ పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు నెలలుగా విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని సాక్షాత్తు నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేసే నాథుడు కరువయ్యాడని విమర్శించారు. ముఖ్యంగా జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం చేయాలని, మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పున ప్రారంభించాలని, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ కి కేటాయించిన స్థలంలో నిర్మాణం ప్రారంభించాలని, ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3480 కోట్ల రూపాయల స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలని, ఈ సంవత్సరం నుంచే ఇంటర్ విద్యార్థులకు తల్లికి వందనం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు కే జగదీష్ , ఆర్ శిరీష , రమేష్ జిల్లా కమిటీ సభ్యులు రాజు, రమణ, భారతి, సోమేశ్ నాయకులు రాహుల్, వెంకీ, వాసు, శిరీష పాల్గొన్నారు.

గాయత్రి మంత్ర బలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే గాయత్రి పరివార్ లక్ష్యం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గాయత్రి మంత్ర బలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా విజయనగర గాయత్రి పరివార్ పని చేస్తుందని విజయనగర గాయత్రి పరివార్ కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు అన్నారు. స్థానిక ఫూల్ భాగ్ కాలని కుసుమంచి ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గాయత్రి పటించడం ద్వారా కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయ ఉద్దేశ్యంతో ఈ నెల 9న సాయంత్రం కలిశ యాత్ర 10న గాయత్రి మహాయజ్ఞం గాయత్రి పరివార ఆద్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్రృమంలో గాయత్రి పరివార్ సీనియర్ కార్యకర్తలు ఎం. రూపవాణి, హరినారాయన్, నాగమణి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు : ఎంపీపీ

విశాలాంధ్ర-వేపాడ: జలజీవన్ మిషన్‌లో భాగంగా రక్షిత మంచినీటి పథకం ద్వారా ఇంటింటికి కోలాయిలు వేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండలంలోని కృష్ణారాయుడు పేట గ్రామ పంచాయతీలో పంచాయితీ నిధులతో నిర్మించిన ఇంటింటి కొళాయిల పనితీరు ను అయన బుధవారం పరిశీలించారు. అలాగే గ్రామంలో తాగునీటి సరఫరా పనితీరు ఏ విధంగా పనిచేస్తుందో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెలుబోని ముసలి నాయుడు (బాలబాబు) ఆర్డబ్ల్యూఎస్ జేఈ దేవి, పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ 10వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : సిపిఎం పార్టీ 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామంలో మండల కన్వీనర్ ఎస్. గోపాల్ పార్టీ సభ్యులు రెడ్డి త్రినాథ్ ఉడుముల ప్రసాదు పార్టీ సభ్యులు గోడ పత్రికలు విడుదల చేశారు.ప్రభుత్వాలు మారిన ప్రజల బతుకుల్లో మార్పు రావడంలేదని ఏ ప్రభుత్వం వచ్చిన ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎస్. గోపాల్ అన్నారు. కరెంటు చార్జీలు రైతులు పండించే పంటకి గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం పరిశ్రమలు మూత నీటి వనరులు పుష్కలంగా ఉండి పేదరికం ఇవేవీ కూడా సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ చేసే పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

చెరువులను పరిశుభ్ర పరచండి...

కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగర పరిధిలో ఉన్న చెరువులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతైనా ముఖ్యమని కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా గుర్తించిన అంశాలను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా ఫూల్ బాగ్ లోని ప్రేమ సమాజం ఎదురుగా ఉన్న బ్రాహ్మణ చెరువు చెత్తాచెదారాలతో నిండి ఉండడాన్ని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే చెరువులో ఉన్న చెత్తను ప్రక్షాళన చేయాలని ప్రజారోగ్య సిబ్బందికి ఆదేశించారు. దీంతో ఈరోజు మధ్యాహ్నం పారిశుధ్య పర్యవేక్షకుడు బాలకృష్ణ నేతృత్వంలో సిబ్బంది జెసిబి సహాయంతో చెరువులో ఉన్న చెత్తాచెదారాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పి నల్లనయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెరువులు ఎంతో దోహదికరిగా నిలుస్తాయన్నారు. అలాంటి చెరువులను పరిరక్షించుకొని పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. చెరువులలో చెత్తలు వేయరాదన్నారు. దీనివల్ల చెరువులు పూడికపోయి నిరుపయోగంగా తయారవుతాయన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడానికి ఆస్కారం లేకుండా పోతుందన్నారు. చెరువులను రక్షించుకోవడమే కాక ఆహ్లాదకర వాతావరణంగా చుట్టుపక్కల ప్రాంతాలను తయారుచేసి వినియోగించుకోవాలన్నారు.

సీతంలో... మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటంపై అవగాహన

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: డ్రగ్స్ వినియోగం విద్యార్థుల జీవితాలను పాడు చేస్తుందని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐటీ శ్రీనివాస రావు అన్నారు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సీతం లో ఇంజనీరింగ్ విద్యార్థుల బాధ్యతలను వివరించారు. విద్యార్థుల జీవితంలో విఫలం కావడానికి వివిధ కారణాలను ఆయన చెప్పారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క వివిధ రకాలు మరియు గణాంకాలు ప్రకారం శరీర భాగాలు, మానసిక ఆరోగ్యం మరియు కుటుంబ సంబంధాలపై వాటి ప్రభావం గురించి ఆయన వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, చదువులు, కెరీర్ ప్లానింగ్ మరియు తల్లిదండ్రులపై దృష్టి పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు ప్రేరణ కోసం డ్రగ్స్ దుర్వినియోగంపై విభిన్న వీడియోలను చూపించారు. అతను తోటివారి ఒత్తిడి, ఒత్తిడి నిర్వహణ, పిడి చట్టం, మాదకద్రవ్య వ్యసనం యొక్క ఇతర చట్టపరమైన సమస్యల ప్రభావాన్ని వివరించారు. చివరగా అతను తన ప్రసంగాన్ని "డ్రగ్స్ వదిలేసి హీరోగా ఉండండి" అనే నినాదంతో ముగించారు.సీతం మేనేజ్‌మెంట్ ముఖ్య అతిథిని సత్కరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి, హెచ్ ఓ డి డాక్టర్ శ్రీలత మొదటి సంవత్సరం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టెలు, బొగ్గుల వాడక నిరోధ లక్ష్యం

హోటళ్లు, రెస్టారెంట్లకు వర్తించదా?

పర్యావరణ వేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ నిరోధించే దినోత్సవం సందర్భంగా పర్యావరణ వేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ బుధవారం మాట్లాడుతూ శృంగవరపుకోట లో సుమారు అన్ని హెూటల్లు, రెస్టారెంట్లు, వసతిగృహాలు తమ వంటశాలలో కట్టెలు, బొగ్గులు అతిగా వినియోగిస్తున్నాయన్నారని వీటికి సరఫరా చేసే కాంట్రాక్టర్లు దుశ్చర్యలు కారణంగా పర్యావరణానికి తీవ్రమైన నష్టము జరగడముతోపాటు, సమీప ప్రాంతాల్లోని అడవులు తరిగిపోతున్నాయని, కాలుష్యం పెరిగిపోతుందని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. స్వచ్ఛమైన వంట ఇంధనాన్ని ఉపయోగించడాన్ని ప్రోత్సహించడానికి, సాంప్రదాయ వంట ఇంధనాల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడములో సహాయపడడానికి భారత ప్రభుత్వం యల్.పి.జి.సిలిండర్లను 2016 నుండీ అందిస్తుందన్నారు. ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే కట్టెలు, బొగ్గు వంటి వంట ఇంధనాల వినియోగం తగ్గించడము ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం లక్ష్యమన్నారు. సామాన్యులు, తోపుడు బండి వర్తకులు సిలిండర్లు వాడుతున్నారు. కానీ హెూటల్లు, రెస్టారెంట్లు, హాస్టల్ల నిర్వాహకులకు ఇవేమీ పట్టడము లేదు. వారి వంట అవసరాలకు కనబడిన ప్రతీ చెట్టునూ నరికివేసి తరలించేస్తున్నారని. ప్రధాన రహదారులలోనూ, కార్యాలయాల సమీపాలలోనే కట్టెలు గుట్టలుగా దర్జాగా పోగులు వేసినా ప్రశ్నించేనాథులు కరువయ్యారన్నారు. చెట్లను కాపాడి, పర్యావరణ చట్టాలను సక్రమంగా అమలుచేయవలసిన అధికారులే పట్టించుకోక పోవడము దురదృష్టకరమన్నారు. ట్రాఫిక్ కు అంతరాయమేర్పడి విద్యార్థుల, బాటసారుల జీవితాలను ప్రమాదాలలోకి నెట్టివేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమయి పర్యావరణ చట్టాలను సక్రమంగా అమలు పరచాలని,ఆయన కోరారు.

సంక్షేమ హాస్టల్లో మరణించిన శ్యామలరావు కుటుంబానికి న్యాయం చేయాలి : ఎస్ఎఫ్ఐ

విద్యార్థి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బీసీ చిన్నపిల్లల హాస్టల్లో అనుమానాస్పదంగా మరణించిన కొనతాల శ్యామలరావు మృతికి న్యాయం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ విజయనగరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు , విద్యార్థి కుటుంబ సభ్యులు కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జె రవికుమార్ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం మరణించిన విద్యార్థి మరణం సాధారణమైనది కాదని ఈ మరణం వెనక ఉన్న అన్ని కోణాలను ప్రభుత్వం వెలికి తీయాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన వారం రోజులు ముందు నుంచి విద్యార్థికి వార్డెన్ జానకిరామ్ మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని తెలిపారు. శనివారం రాత్రి కూడా వార్డెన్ విద్యార్థి అంతు చూస్తానని బెదిరించడం జరిగిందని విద్యార్థులు ఎస్ఎఫ్ఐకి తెలియజేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు విద్యార్థి స్పృహ కోల్పోతే 10 గంటల వరకు ఆసుపత్రికి తీసుకువెళ్ళకపోవడం దారుణమని , కక్షపూరితంగానే వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. హాస్టల్ పక్కనే ఉన్న ప్రైవేటు హాస్పిటల్ కి తీసుకు వెళ్లకుండా ఊరు అవతల ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం వెనక ఆంతర్యం ఏమిటి అని విమర్శించారు. గతంలో ఈ వార్డెన్ వేధింపులకే పూసపాటిరేగలో ఒక యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఇప్పుడు ఈ మరణం కూడా అటువంటిదే అని తెలిపారు. తక్షణమే ఇన్ని అనుమానాలు ఉన్న ఈ మరణం పై ప్రభుత్వం విచారణ కమిటీ వేయాలని అదే సందర్భంలో ఎంత నిర్లక్ష్యంగా, నిరంకుశత్వంగా ఉన్న వార్డెన్ జానకిరామ్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దానితో పాటు విద్యార్థి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం అందించాలని కోరారు. ఆందోళన అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు , కుటుంబసభ్యులు డిఆర్ఓ శ్రీనివాసమూర్తి ని కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే డిఆర్ఓ గారు అక్కడ ఉన్న విద్యార్థుల దగ్గర స్టేట్మెంట్ రికార్డ్ చేయాలని ఆ విధంగా విచారణ వేగవంతం చేయాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి రమేష్, ఆర్ శిరీష , జిల్లా కమిటీ సభ్యులు సోమేష్ ,రాజు, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

పురిటి పెంట ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు ప్రతిభా పోటీలు

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని పురిటిపెంట గ్రామంలో ఎంపీపీ పాఠశా లలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన. పద్య పఠన. ఎక్కాలు. కిజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బ్రాంచ్ మేనేజర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ కొర్రాయి చంద్రశేఖర్. ఉపాధ్యాయులు సర్వ దేవుళ్ళు. శంకర్రావు. ఎస్ఎంసి చైర్మన్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గాల్లో అత్యాచారాల నిరోధక చట్టంపై 8న అవగాహనకు సదస్సు

ఎల్ కోటలో ఏపీ సిఐడి ఆధ్వర్యంలో నిర్వహణ

విశాలాంధ్ర-విజయనగరం: షెడ్యూల్డ్ కులాల వారిలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించేందుకు ఎల్.కోటలో నవంబర్ 8వ తేదీన ఏపి నేర పరిశోధన శాఖ (ఏపి సిఐడి) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు విశాఖలోని ఏపీ సిఐడి అదనపు ఎస్పి డాక్టర్ జి. ప్రేమ్ కాజల్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాల వారికి తమకు గల హక్కులపై అవగాహన కల్పించడం ద్వారా ఆయా వర్గాల్లో సామాజిక సాధికారత సాధించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు సిఐడి అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఎల్ కోటలోని వెంకట సాయి కళ్యాణ మండపంలో నవంబర్ 8 ఉదయం 10:30 నుంచి ఈ సదస్సు జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తదితరులు పాల్గొంటారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తారాపురం జడల స్వామి అస్తమయం

విశాలాంధ్ర -రామభద్రపురం: ఆధ్యాత్మిక గురువు మునీశ్వరుడు తారాపురం శివాలయంలో ఉన్న జడల స్వామి అలియాస్ సూర్యం పంతులు సోమవారం ఉదయము కన్నుమూశారు. ఈయన వయస్సు81సం, ఈయన యుక్త వయసులో తారాపురం గ్రామం వదిలి0 కేరళ వెళ్ళిపోయారు. అక్కడ ఆధ్యాత్మిక చింతన పొందారు. తారాపురం గ్రామస్తుల కోరిక మేరకు 35 సంవత్సరాల క్రితం తారాపురం వచ్చి శివాలయంలో ప్రత్యేకంగా గుడి నిర్మించుకొని దుర్గాదేవిని నమ్ముకుని పూజించేవారు ఈ యినా స్వామీజీ వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసేవారు గ్రామస్తులందరూ. దైవంతో సమానంగా చూసేవారు. ఈయన మృతి చెందడంతో శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం నుంచి భక్తులు వచ్చి భౌతికాయాన్ని సందర్శించుకుని నివాళులు అర్పించారు. అలాగే గ్రామస్తులు చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈయన మృతి చెందడంతో విచారం వ్యక్తం చేశారు.

తెర్లాం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ఎఫ్ఎ-2 పరీక్షలు పరిశీలించిన ఎంఈఓ త్రినాధ రావు

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో బుధవారం అన్ని పాఠశాలలో నిర్వహించిన ఎఫ్ ఏ-2 పరీక్షలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన ఎఫ్ ఏ 2 పరీక్షల నిర్వహణను మండల విద్యాశాఖ అధికారి జె. త్రినాధ రావు పరిశీలించారు. అంతేగాక పరీక్ష పూర్తయిన వెంటనే మూల్యాంకను పూర్తిచేసి, మార్కులు రిజిస్టర్ యందు నమోదు చేయాలని ఆయన సూచించారు. పరీక్షల ఆధారంగా విద్యార్థుల గ్రేడింగ్ చేసి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి అభ్యసన సామర్థ్యాలు పెంపొందెల తగు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈయనతో ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఆర్ రమేష్ పాల్గొన్నారు.